# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 443 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,బుధవారం.20.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## తెలంగాణకు మంజూరు చేసిన యూరియాను వెంటనే సరఫరా చేయాలి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

ఇప్పటికే ఈ సమస్యను తెలంగాణ ఎంపీలు కేంద్ర మంత్రుల వద్ద లేవనెత్తారు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయ్యింది దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ఈ సమస్యపై కేంద్రానికి పలుమార్లు లేఖలు రాశారు రాష్ట్ర వాస్తవ అవసరాలకు అనుగుణంగా యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది సీఎం రేవంత్ రెడ్డి

## "మాయాజాలపు మేనిఫెస్టో – పేదల గుండెల్లో గాయాలు"



"పెన్షన్ మోసం – పేదలకు ద్రోహం చేసిన హస్తం పార్టీ"

విఫలమైన హామీలు – మోసపోయిన పేదలు

ఎన్నికల ముందు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, తీవ్రమైన రోగులకు పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన హస్తం పార్టీ, అధికారంలోకి వచ్చాక మాట తప్పిందని ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ తీవ్రంగా విమర్శించారు.

వికలాంగులకు 6,000 ఇస్తామని చెప్పి – మాట తప్పారు.

వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ 4,000 చేస్తామని చెప్పి – అమలు కాలేదు.

తీవ్రమైన రోగులకు 15,000 ఇస్తామని హామీ ఇచ్చి – 21 నెలల్లో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.

"రేవంత్ రెడ్డి బంగ్లాలో పుట్టాడు, కేసీఆర్ గడిలో పుట్టాడు. పేదల కష్టాలు వారికి తెలియవు. నేను గుడిసెలో పుట్టాను – అందుకే పేదల బాధలు నాకు తెలుసు" అని చుంచు కుమార్ గట్టిగా అన్నారు.

21 నెలల్లో 21 వేల కోట్లు – మహా మోసం!

"రైతు భరోసా పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. కానీ పెన్షన్ల పెంపు చేయకుండా 21 నెలల్లో 21 వేల కోట్లను దాచేసింది ప్రభుత్వం – ఇది పేదల హక్కుల దోపిడీ కాదా?" అని ఆయన నిలదీశారు.

ప్రతిపక్షాల మౌనం – పేదలపై అవమానం

"పాలకుల మోసానికి తోడ్పాటే ప్రతిపక్షాల మౌనం. పేదల గోసల మీద మౌనం అంటే అవమానం మాత్రమే.

ఎన్నికల కోసం ఓట్ల కోసం పేదల గడప గడప తిరిగిన నేతలు, ఇప్పుడు బాధలు చూడరా?" అని చుంచు కుమార్ మండిపడ్డారు.

ఉద్యమమే ఆయుధం – సకలజన సమ్మె తప్ప దారి లేదు

"200 రూపాయల నుండి 2000 వరకు పెన్షన్ సాధించినది పాలకుల దయ వల్ల కాదు – ఉద్యమం వల్లే.

అదే రీతిగా 4000 కోసం కూడా సకలజన సమ్మె తప్ప వేరే దారి లేదు." అని ఆయన పిలుపునిచ్చారు.

శ్రీశ్రీ – వేమన – కలోజి దార్శనిక దృక్పథం

శ్రీశ్రీ: "మహాప్రస్థానం ఒక్క మనిషి కోసం కాదు – సమాజం కోసం."

వేమన: "దానంచేయని వానికి మనుష్య జన్మ ఎందుకది?"

కలోజి: "ప్రతి పేద పిల్లాడు చదివి తలెత్తుకునే, ప్రతి వృద్ధుడు గౌరవంగా బతికే సమాజం."

"శ్రీశ్రీ కలలోని సమాజం, వేమన మాటల్లోని మానవత్వం, కలోజి కలలోని సమానత్వం %–% ఇవన్నీ పేదల పోరాటం ద్వారానే సాధ్యమవుతాయి."

పేదలే నిజమైన శక్తి!

"పేదలకు హామీ ఇచ్చి నిలబెట్టుకోని ప్రభుత్వం పాలించే హక్కు లేదు.

ప్రతి పల్లె – ప్రతి గడపలోకి వెళ్లి హస్తం పార్టీ మోసాన్ని బయటపెడతాం.

విద్యార్థులు, మేధావులు, జర్నలిస్టులు – అందరూ కలసి ఉద్యమానికి నడుం బిగించాలి.

ప్రతి పేద ఓటు – పాలకుడికి బుద్ధి చెప్పే బాణం.

పేదలతో మోసం చేసిన హస్తం పార్టీకి ఈసారి తగిన గుణపాఠం చెప్పాలి."


## ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మోదీ సన్మానం




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్ రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఎన్ డి ఏ పార్లమెంటరీ సభ్యులతో జరిగిన సమావేశంలో ప్రధాని మోదీ ఆయనను సత్కరించారు. నామినేషన్లో రాధాకృష్ణనక్కు నంబర్–1 ప్రపోజర్ మోదీ ఉండనున్నారు. మరోవైపు ఇండియా కూటమి అభ్యర్థిని బరిలో నిలబెట్టే యోచనలో ఉంది. ఎల్లుండితో నామినేషన్ల గడువు ముగుస్తుంది. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది.

## పవన్ కళ్యాణ్ పై హైకోర్టులో పిటిషన్ వేసిన మాజీ ఐఏఎస్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై మాజీ ఐఏఎస్ విజయ్ కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు హరిహర వీరమల్లు సినిమా ప్రమోషన్ కోసం పవన్ కళ్యాణ్ ప్రభుత్వ నిధులు వాడుకున్నారంటూ పిటిషన్ దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని కోరిన మాజీ ఐఏఎస్ విజయ్ కుమార్ ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు..

కేసు విచారణ జాబితాలో సీబీఐ, ఏసీబీ న్యాయవాదుల పేర్లు చేర్చాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ విచారణను వారం రోజులకు వాయిదా వేసిన హైకోర్టు

## న్యూఢిల్లీ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంపీ సానా సతీష్ బర్త్ డే వేడుక.



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

ఢిల్లీలో మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ సానా సతీష్. కేక్ కట్ చేపించి ఎంపీ సానా సతీష్‌కు శుభాకాంక్షలు తెలిపిన లోకేష్. ఎంపీ సానా సతీష్ ఉన్నత పదవుల్లో కొనసాగాలని ఆకాంక్షించిన లోకేష్. శుభాకాంక్షలు తెలిపిన లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపిన సానా సతీష్.

## అక్రిడేషన్ల మంజూరుకు మార్గదర్శకాలు జారీ

అమరావతి బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం మీడియా అక్రిడేషన్లు మంజూరు చేసేందుకు మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ (పొలిటికల్) ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ ప్రతిపాదనలను పరిశీలించిన ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అక్రిడేషన్ రూల్స్ %–% 2025'ను అమోదించింది. అక్రిడేషన్ల మంజూరు చేసేందుకు రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో అక్రిడేషన్ కమిటీల ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీకి చైర్మన్‌గా సమాచార పౌర సంబందాల శాఖ డైరెక్టర్ వ్యవహరిస్తారని, రిజిస్టర్ జర్నలిస్ట్ సంఘాలు నుంచి 5 గురు సభ్యులు, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న పత్రికల సంఘాల నుంచి ఇద్దరు సభ్యులు, ఫోటో జర్నలిస్టుల సంఘం నుంచి ఒకరికి ప్రాతినిధ్యం ఉంటుందని తెలిపారు.

## నందమూరి కుటుంబంలో తీవ్ర విషాదం. హైదరాబాద్ కు బయల్దేరుతున్న చంద్రబాబు

### ఎన్టీఆర్ కుమారుడు జయకృష్ణ భార్య పద్మజ కన్నుమూత
### హైదరాబాద్ ఫిలింనగర్ నివాసంలో తుది శ్వాస
### దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు స్వయానా సోదరి
### దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులు
### జయకృష్ణ నివాసానికి చేరుకుంటున్న నందమూరి కుటుంబం

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19 నందమూరి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దివంగత ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటుడు ఎన్.టి.రామారావు తనయుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ ఈ ఉదయం మృతి చెందారు. హైదరాబాద్‌లోని ఫిలింనగర్‌లో ఉన్న వారి నివాసంలో ఆమె తుది శ్వాస విడిచినట్లు కుటుంబ వర్గాలు వెల్లడించాయి. రాజమండ్రి ఎంపీ, బీజేపీ నాయకురాలు దగ్గుబాటి పురందేశ్వరి భర్త, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు పద్మజ స్వయానా సోదరి. పద్మజ మరణ వార్త తెలియగానే నందమూరి, దగ్గుబాటి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. పద్మజ మరణవార్త తెలుసుకున్న ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు




నాయుడు, ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జయకృష్ణ కుటుంబాన్ని పరామర్శించేందుకు, పద్మజ భౌతిక కాయానికి నివాళులు అర్పించేందుకు వారు అమరావతి నుంచి హైదరాబాద్ బయలుదేరనున్నారు. మరోవైపు, నందమూరి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒక్కొక్కరుగా ఫిలింనగర్‌లోని జయకృష్ణ నివాసానికి చేరుకుని పద్మజ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్నారు. ఆమె మృతితో నందమూరి కుటుంబంలో విషాద వాతావరణం నెలకొంది.










## దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి సురేఖకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# మక్తల్. లో గంజాయి పట్టివేత..



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణంలో గంజాయి పట్టుబడినట్లు ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. పట్టణంలోని నారాయణపేట రోడ్డు, నవోదయ వెంచర్లో 150 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని అమ్ముకోవడానికి వచ్చినట్లు విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి రూ.5 వేలు నగదు, మూడు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛ్సేంజ్ ఆధ్వర్యంలో మా సొసైటీలో జరిగిన జాబ్ మేళా విజయవంతంగా పూర్తయింది..



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ రాంపల్లి ఆగస్టు, 19 నివాస్ న్యూస్ ప్రతినిధి:- రాంపల్లి డబుల్ బెడ్‌రూం 6240 కుటుంబ సభ్యులకు, మేము ఆర్ ఆర్ ఆర్ టి ఆర్ వి సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ రాంపల్లి ఆనందంగా తెలియజేస్తున్నాము. ఈరోజు మెడ్చల్ జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో మా సొసైటీలో జరిగిన జాబ్ మేళా విజయవంతంగా పూర్తయింది. ఈ కార్యక్రమంలో మొత్తం 25 కంపెనీలు పాల్గొని, 850o మంది అభ్యర్థులు ఉద్యోగావకాశాల కోసం హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో సూర్యాటెక్ సొల్యూషన్ 600 మందికి పైగా ఎంపిక అయ్యారు, అలాగే మరో 200 మంది ఇతర కంపెనీలలో సెలెక్ట్ అయ్యారు." ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చిన రాధికా మేడమ్ మరియు నాగారం లోని మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మా 52వ బ్లాక్ ఇన్‌చార్జ్ , అలాగే ముస్లిం అన్నాచెల్లెమ్మలందరి సహకారం అందించిన ఇన్‌చార్జ్ "ఈ జాబ్ మేళాకు సహకారం అందించిన పోచారం ఎస్ ఐ విజయ్ భాస్కర్ రెడ్డి డిపార్ట్‌మెంట్ హృదయపూర్వక ధన్యవాదాలు.....

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకున్నారు.

**1837లో ఫ్రెంచ్ వారు లూయిస్ డాగ్యురే మరియు జోసెఫ్ నీస్ఫోర్ నీప్సే డాగ్యురోటైప్ ఫోటోగ్రాఫిక్ ప్రక్రియను కనుగొన్నందుకు గుర్తుగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకుంటారు.**






సంగారెడ్డి, ఆగస్టు 19,నివాస్ న్యూస్...మన జీవితాల్లోని తీపి జ్ఞాపకాలను శాశ్వతంగా భద్రపరచగల ఏకైక విషయం ఫోటోగ్రఫీ అని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులు దీపం వెలిగించి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్య మాట్లాడుతూ, గతంతో పోలిస్తే ఫోటోగ్రఫీలో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. ఫోటోగ్రఫీ అనేది ఒక కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ యొక్క ప్రతిబింబం మరియు జీవితకాల జ్ఞాపకాలకు అద్దం పట్టేది.

# ఓట్ల చోరీపై కాంగ్రెస్ కాగడాల ప్రదర్శన

పల్నాడు జిల్లా : ఓట్ చోరీ ఘటన దేశాన్ని కుదిపేస్తోందని, నిష్పక్షపాతంగా పని చేయాల్సిన ఎన్నికల కమిషన్ బిజెపి కుమ్మక్కై చేసిన అతిపెద్ద కుంభకోణం రాహుల్ గాంధీ బయట పెట్టడంతో వెలుగుచూసిందని కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ అన్నారు. రాహుల్ గాంధీ ఓట్ చోరీకి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలో మంగళవారం కాగడాలతో నిరసన ప్రదర్శన చేశారు. అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ గోద్రా, పుల్వామా, ఎలెక్టోరల్ బాండ్స్, మణిపూర్ ఘటనలు మరువక ముందే బిజెపి ఓటు హక్కులను కాలరాసేలా ఓట్ల దొంగతనానికి పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటు చోరీ రాజ్యాంగం మీద జరిగిన దాడి అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు.

# ఘనంగా అటవీ పర్యావరణ దేవాలయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ జన్మదిన వేడుకలు




బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి ప్రియతమ నాయకురాలు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాలయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ - మురళీధర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సికేఎన్ కాలేజ్ కొండా యువసేన ప్రెసిడెంట్ మరియు వరంగల్ ఈస్ట్ యూత్ కాంగ్రెస్ నాయకుడు బత్తుల వినోద్ ఆధ్వర్యంలో సి.కేం కళాశాల వద్ద కేక్ కటింగ్ మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.... ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు పిసిసి డెలికేట్ మెంబర్ నల్గొండ రమేష్ గారు మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తోట హరీష్ పాల్గొని కేక్ కటింగ్ మరియు పండ్ల పంపిణీ చేసి అనంతరం నల్గొండ రమేష్ మాట్లాడుతూ మా అభిమాన నాయకురాలు కొండ సురేఖ -మురళీధర్ రావు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండి పేదలకు ఎప్పుడు సేవ చేసేలా భగవంతుని శక్తి నివ్వాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి గిరి గిరి పుష్ప, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి,21,38,41డివిజన్ ప్రెసిడెంట్స్ కొమ్ముల సందీప్, మంద సన్నీ, నలుగుంటి బొబ్బిలి, వరంగల్ ఈస్ట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండి హుస్సేన్, 20 వ డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేట్ గుర్రాల సాయి నాయకులు ఇనుగాల బాబు, నీలం మధు, నాగోతు మురళి, కుసుమ మురళి, మురుపట్ల సాయి , కొమ్ముల ప్రదీప్, ఎండి. పాషా, ఎండి. సర్వర్, సునీల్, ఎండి నవాజ్, శరత్, శ్రీధర్, చంటి మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కొండ అభిమానులులి పాల్గొన్నారు

# కడెం ప్రాజెక్టు ని సందర్శించిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు






**అదిలాబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 19**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్ట్ ని భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో కలిసి సందర్శించారు వరద ఉధృతిని దృష్టిలో పెట్టుకుని, అధికారులను అప్రమత్తం చేసి, గేట్లకు అవసరమైన జాగ్రత్తల తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రజలెవరూ గేట్లు ఎత్తే సమయం లో ప్రాజెక్ట్ పరిసరాల్లో ఉండడం మంచిది కాదన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు.. ప్రభుత్వం మీకు అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు.వారి వెంట పలువురు నిర్మల్ జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు నాయకులు ఉన్నారు.

# చెకప్ కోసం తీసుకెళితే తప్పించుకుని పారిపోయిన ఖైదీ గాంధీ ఆసుపత్రిలో ఘటన




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

దోపిడీ కేసులో అరెస్టు చేసిన నిందితుడిని వైద్య పరీక్షల కోసం పోలీసులు ఆసుపత్రికి తీసుకెళ్లగా.. టాయిలెట్ కి వెళ్లి వస్తానని చెప్పి పరారయ్యాడు. సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండు రోజుల క్రితం సోహైల్ అనే వ్యక్తిని ఓ దోపిడీ కేసులో అరెస్టు చేశారు. చర్లపల్లి జైలుకు తరలించే క్రమంలో నిబంధనల మేరకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు గాంధీ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో టాయిలెట్ కని చెప్పి వెళ్లిన సోహైల్.. వెంటిలేటర్ నుంచి దూకి పారిపోయాడు. దీంతో మరో కేసు నమోదు చేసిన పోలీసులు.. సోహైల్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, దోపిడీతో పాటు పలు ఇతర కేసుల్లోనూ సోహైల్ నిందితుడని అధికారులు తెలిపారు.

# ఆశాలకు పెండింగ్ పారితోషికం వెంటనే విడుదల చేయాలి


## ప్రాథమికఆరోగ్య కేంద్రం ముందు ఆశా కార్యకర్తల ధర్నా .



నివాన్ న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. మాగనూర్ మండలం.ఆశా కార్యకర్తలకు జులై నెల పారితోషికం వెంటనే విడుదల చేయాలని ఆగస్టు నెల సమయానికి ఇవ్వాలని, ఫిక్స్ వేతనం 18000 అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రాల ముందు ధర్నాకు పిలుపునివ్వడం జరిగింది. అందులోభాగంగా మాగనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా చేసి మెడికల్ అధికారికి వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు, ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ప్రతినెల రెగ్యులర్గా పారితోషికం అందజేయాలని, ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2023 సెప్టెంబర్ ,అక్టోబర్ నెలలో 15 రోజులపాటు సమ్మె సందర్భంగా వైద్య అధికారులు, ప్రభుత్వం ఇచ్చిన హామీని నేటి వరకు నెరవేర్చలేదని విమర్శించారు . ఆశా కార్యకర్తలకు 50 లక్షల ఇన్సూరెన్స్, అంత్యక్రియల ఖర్చు 50 వేల రూపాయలు ఇస్తామన్న హామీ నేటి వరకు అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు . కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు 18 వేల రూపాయలు ఇస్తామన్న హామిని రెండు సంవత్సరాలు గడుస్తున్న అమలు చేయలేదని అన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ దశలవారీగా ఆందోళన పూనుకోవడం జరిగిందని తెలిపారు. ఆగస్టు 25న అన్ని జిల్లా కలెక్టర్ ముందు ధర్నా జరుగుతుందని అప్పటి ప్రభుత్వం స్పందించని పక్షంలో సెప్టెంబర్ 1న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.ఈ ధర్నా లో కృష్ణ మండల అధ్యక్షురాలు అనురాధ మాగనూరు మండల నాయకులు అనంతమ్మ సరిత సుమిత్ర రేణుక శివమ్మ ఆశమ్మ మల్లమ్మ మహాదేవమ్మా శృతి రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు లోని నైవేలి లో తీజ్ ఉత్సావ కమిటీ ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు






తమిళనాడు నైవేలి ఆగస్టు 19 న్యూస్ : బంజారా తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తమిళనాడు నైవేలి లో బంజారా 30 కుటుంబాల తో ఒకే చోట తీజ్ పండుగ ఆగస్ట్ 8 నా ప్రారంభమైనది. 9 రోజులపాటు ఆనందంగా ఆటపాటలతో సందడిగా జరుపుకుని, ఆగస్ట్ 17న తీజ్ నిమర్జనం విజయవంతంగా పూర్తి చేశారు.ఇందులో ముఖ్యులు శంకర్ పల్లి కౌన్సలర్ కేతావత్ సంతోష్ కుమార్ వందన,కేతావత్ సందీప్ కుమార్ మాధవి ,నిహాస్వి, దీవిన్, కేతావత్ మధు కమల, సునీత శ్రీనివాస్ నాయక్, సౌజన్య గోవిందు నాయక్, శ్రీలక్ష్మి హరి కిరణ్, జీవిత ఉపేందర్, స్వాతి లచ్చిరాం, రమాదేవి సంతోష్, విజయలక్ష్మి నాగరాజు, సాహితీ నితిన్, ఇందు కృపాకర్, గౌతమి రాజ్ కుమార్, సుజాత శ్రీనివాస్, స్వప్న నరేష్, ఝాన్సీ శ్రీరాములు, ప్రియాంక లక్పతి, సునీత సునీల్, రాహుల్ మరియు తదితరులు తీజ్ ఉత్సవం లో ఉత్సాహంగా పాల్గొన్నారు తొమ్మిది రోజులపాటు ఆటపాటలతో విజయవంతం చేసిన బంజారా ముద్దుబిడ్డలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా తీజ్ ఉత్సవ కమిటీ

# రేవంత్ క్రియేటివ్ కాన్సెప్ట్స్ ఆధ్వర్యంలో రడం భరత్ అధ్యక్షతన విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం.

**వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి ఆగస్టు 19**

120 యూనిట్ల రక్తాన్ని దానం చేసి చైతన్య స్ఫూర్తిని చాటుకున్న యువత.. కాంగ్రెస్ జిల్లా నాయకులు రడం భరత్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిది, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖమ్మ పుట్టినరోజు సందర్భంగా గీసుకొండ మండలం, ఊకల్ సమీపంలోనీ ఎస్ ఎస్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు, రేవంత్ క్రియేటివ్ కాన్సెప్ట్స్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు రడం భరత్ అధ్యక్షతన ఎం.జీ.ఎం హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు ద్వారా మెగా రక్తదాన శిబిరం నిర్వహించడమైనది.. ఆపదలో ఉన్న వారికి అందుకునే గుణం కల్గిన నాయకురాలు మినిస్టర్ కొండా సురేఖమ్మ వారి పుట్టిన రోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరంను ఏర్పాటు చేసాము అందులో భాగంగా నేడు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 120 మంది యువకులు రక్తదానం చేసి వారి యొక్క చైతన్య స్ఫూర్తిని చాటుకున్నారు..సామాజిక చైతన్య కలిగిన యువత తమ వంతు బాధ్యతగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దాతలుగా నిలిచిన నియోజకవర్గం యువకులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు, విజయవంతం చేసిన యువతకు ధన్యవాదాలు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ



కార్యక్రమంలో ఎం.జీ.ఎం బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎల్ రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్ కుమార్, అల్లం మల్ రెడ్డి, మాజీ ఎంపీపీ బొమ్మల కట్టయ్య,మాజీ ఎంపీటీసీలు వీరారావు,బిక్షపతి, బానోత్ శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ గాజర్ల గోపి, బోనాల అశోక్, రాజబోయిన బిక్షపతి, బదావత్ రవి, సొసైటీ డైరెక్టర్ భుక్య నిమ్మా, మండల నాయకులు బానోత్ రాఘవేంద్ర, రౌతు యుగంధర్, సింగరి రాజు, పేర్ల శ్రవణ్,ఆర్.సి.సి ఫౌండర్ రేవంత్ రాథోడ్,మంద అనిల్, బోడ హరి నాయక్, బదావత్ బాలోజీ, బదావత్ కృష్ణ,బానోత్ విజయ్, వాంకుడోత్ రాజు, గుర్రం దిలీప్, కొమ్ము కార్తీక్,డౌడు రఘు, జన్ను ప్రశాంత్, దౌడు అజయ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా అసత్యప్రసారాలపై ప్రత్యేక చట్టం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి: సోషల్ మీడియాలో అసత్య ప్రసారాలు చేస్తూ , ప్రజలను అభద్రతా భావానికి గురిచేస్తున్న వారిపై చర్యల కోసం రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టం తీసుకురానున్నట్లు రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సచివాలయంలోని పబ్లిసిటి సెల్‌లో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో కొందరు ఉద్దేశ్యపూర్వకంగా విషం చిమ్ముతున్నారని అన్నారు. అటువంటి వారిని ఉపేక్షించేది లేదని చెప్పారు. అదే సమయంలో ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసి వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచేస్తామన్నారు. అమరావతి మునిగిపోయిందని, ప్రకాశం బ్యారేజీ గేట్లు పనిచేయడం లేదని అసత్య ప్రసారాలను సోషల్‌మీడియాలో ఇష్టారీతిన ప్రచారం చేస్తూ ప్రభుత్వంపై మూకుమ్మడి దాడి చేస్తున్నారన్నారు. అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఒక్క ఆగస్టు నెలలోనే తల్లికి వందనం, అన్నదాత, సుఖీభవ, నేతన్నలు, నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు, స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. నాలుగు రోజుల్లోనే 20లక్షల మందికి




పైగా మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణించి సుమారు రూ.20కోట్ల వరకు లబ్ధి పొందారని తెలిపారు. ఎపి బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు ప్రతిపక్ష వైసిపి దానికి అనుబంధంగా ఉన్న మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని అనిత అన్నారు.

శ్రీకాంత్ పెరోల్ పై : నెల్లూరు జిల్లాకు చెందిన శ్రీకాంత్ అనే రౌడీషీటర్ పెరోల్ పొందడం పై మాట్లాడుతూ , ఆ పెరోల్‌ను రద్దు చేసినట్లు తెలిపారు. అతను ప్రస్తుతం జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడని, ఆయనకు పెరోల్ రావడం వెనుక ఏవరున్నారనే అంశంపై విచారణ జరుపుతున్నట్లు చెప్పారు. శ్రీకాంత్‌కు ఎస్కార్ట్‌గా వెళ్లిన సిబ్బందిపై కూడా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.


# ఒడిశాలో 20 టన్నుల బంగారు నిల్వలు గుర్తింపు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19

ఒడిశాలో బంగారు నిల్వలు ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించింది. దేవ్గఢ్, కియోంజర్, సుందరఢ్, నవరంగ్పూర్ వంటి జిల్లాల్లో 10–20 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని ప్రాథమిక అంచనాలు సూచిస్తున్నాయి. దేవ్తోఢ్ని తొలి బంగారు మైనింగ్ బ్లాక్ను త్వరలో వేలం వేసేలా ప్రణాళికలు జరుగుతున్నాయి. మధ్యప్రదేశ్లోని జబల్పూరనూ భారీగా బంగారు నిల్వలు ఉన్నట్లు ఇటీవల శాస్త్రవేత్తలు నిర్ధారించారు

# ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బి. సుదర్శన్‌రెడ్డి




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని ఖరారు చేసిన ఇండియా కూటమి. సుదర్శన్‌రెడ్డి పేరు అధికారికంగా ప్రకటించిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే. నాలుగున్నరేళ్లు సుప్రీంకోర్టు జడ్జిగా పనిచేసిన సుదర్శన్‌రెడ్డి.. ఆయన స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఆకులమైలారం

# ఆన్లైన్ బెట్టింగ్పై కేంద్రం కీలక నిర్ణయం



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19

ఆన్లైన్ బెట్టింగ్ను అరికట్టడానికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్లైన్ బెట్టింగ్ను నేరంగా పరిగణించే 'ఆన్లైన్ గేమింగ్ బిల్లు'కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లును బుధవారం లోక్సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

# హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్



హైదర్ బాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 19

జస్టిస్ పీసీ గోష్ కమిషన్ రిపోర్టును సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కమిషన్ రిపోర్టుపై స్టే ఇవ్వాలంటూ కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్ వేశారు. కాంగ్రెస్ కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వానికి అనుకూలంగా రిపోర్ట్స్ ఉన్నాయని ఆరోపిస్తున్నారు.

# ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఫొటో జర్నలిస్ట్ రజువాకు మొక్కను అందించిన రాజశేఖర్



నివాస్ న్యూస్ కొత్తగూడెం

ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా కొత్తగూడెంకు చెందిన సీనియర్ ఫోటో జర్నలిస్ట్ దశరథ్ రజువాకు ప్రకృతి ప్రేమికుడు, గ్రీన్ మోటర్ వెహికల్ గార్డెన్ వ్యవస్థాపకుడు, సింగరేణియన్ మన్ కీ బాత్ కొట్టూరు నుర్వి రాజశేఖర్ (మొక్కల రాజశేఖర్) శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం స్వయంగా రజువాను కలిసి మొక్కను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ పత్రికా రంగంలో ఫొటో జర్నలిస్టుగా పనిచేస్తూ తాను తీసిన ఫొటోల ప్రజల సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని, అదేవిధంగా కరోనా సమయంలో ఆదివాసీల 'ఆకుల మాస్క్' ఫొటోతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారని కొనియాడారు. భవిష్యత్తులోనూ దశరథ్ రజువా తన ఫొటోగ్రఫీ ద్వారా ప్రజలకు మేలు చేయాలని రాజశేఖర్ ఆకాంక్షించారు.

# 65 లక్షల మంది ఓటర్ల జాబితాను వెల్లడించిన ఈసీ




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19

దిల్లీబిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెల్లడించింది. ఆ రాష్ట్రంలో భారీగా ఓట్ల తొలగింపుపై విమర్శలు వస్తున్నాయి. విపక్షాలు కొన్నిరోజులుగా తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో.. ఈసీ తాజాగా 65 లక్షల మంది పేర్లను వెలువరించింది.

# భారీ వర్షాలు స్కూళ్లకు కొనసాగుతున్న సెలవులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం కూడా రాష్ట్రంలో రేపు భారీ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించడంతో స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. అతిభారీ వర్షాల నేపథ్యంలో సిద్ధిపేట జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు సెలవు ప్రకటించారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి వర్షాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో అవసరమైతే కలెక్టర్లు నిర్ణయం తీసుకొని స్కూళ్లకు సెలవులు ఇవ్వాలని తెలపగా.. వాతారవరణ శాఖ సూచన మేరకు జిల్లా కలెక్టర్లు స్కూళ్లకు హాలిడేస్ ఇస్తున్నారు. మరోవైపు ఏపీలో కూడా కుండపోత వానలు పడే అవకాశం ఉన్నందున మన్యం జిల్లాలోని పాఠశాలలకు రేపు సెలవు ఇచ్చారు.

# జియో బాటలోనే ఎయిర్‌టెల్ 1జీబీ ప్లాన్‌కు మంగళం




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19

ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ కూడా వినియోగదారులకు షాకిచ్చింది. ఎంట్రీలెవల్ ప్రీపెయిడ్ ప్లాన్ రూ.249కు మంగళం పాడేసింది. బుధవారం (ఆగస్టు 20) నుంచి ఈ ప్రీపెయిడ్ ప్లాన్ యూజర్లకు అందుబాటులో ఉండదు.

# యూరియా సరఫరాపై స్పెషల్ ఫోకస్ స్వయంగా పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 19

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, ఆగ్రోస్ వ్యవసాయ దుకాణాల ద్వారా, ఇతర ప్రైవేటు షాపుల ద్వారా యూరియా విక్రయించాలని, అవసరం ఉన్నచోట డిమాండ్ కు అనుగుణంగా యూరియాను తెప్పించడం కోసం ప్రతిపాదనలు పంపించామని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా లో యూరియా ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ల ప్రత్యేక్షపర్యవేక్షణలో అధికారయంత్రాంగం ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా సంబంధిత మండల స్థాయి అధికారులు రైతు వివరాలు పాసుబుక్, ఆధార్ కార్డ్, ద్వారా ఆన్లైన్ విధానంలో ప్రస్తుతం ఉన్న యూరియాను సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. యూరియాను అధిక ధరలకు అసలు విక్రయించకూడదని, కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన హెచ్చరించారు. సహకార శాఖ, ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు రైతులకు యంత్రాంగానికి సహకరిస్తూ ఉండాలని సూచించారు. అనవసర వదంతులను రైతులు అసలు నమ్మవద్దని తెలిపారు, లికొంతమంది అక్రమ నిల్వలు చేసినట్లు, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు, తమ దృష్టికి వచ్చిందని అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో టాస్కోర్స్ కమిటీల ద్వారా నిత్యం ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేయాలని, పి ఓ ఎం ఎస్, ఆన్లైన్, గోడౌన్ నిలువలు సరిపడాలని సూచించారు, ప్రస్తుతం ఉన్న సేల్స్ వివరాలను స్టాక్ వివరాలను విషయ సూచిక ద్వారా రైతులకు తెలియపరచాలని ఆయన కోరారు. సంబంధిత అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసే రైతులకు ఎలాంటి



ఇబ్బందులు లేకుండా యూరియాను పంపిణీ చేయాలని ఆయన సూచించారు, నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రస్తుతం వేయవలసిన యూరియా ఫర్టిలైజర్స్ గురించి స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికల ద్వారా ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు,మీ. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు యూరియా అమ్మకాలు చేయాలన్నారు. ఎస్ పి.సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన అన్నారు, వీలైతే టోకెన్ స్మార్ట్ ల ద్వారా అమ్మకాలు జరపాలని సూచించారు. లిపూర్తిస్థాయిలో యూరియా అమ్మకాలపై పోలీస్ యంత్రాంగం దృష్టి పెట్టిందన్నారు. అన్ని మండలాలకు యూరియా నిలువలు వచ్చేలా ప్రభుత్వం, అధికారయంత్రాంగం కృషి చేస్తుందని, ప్రతి మండలానికి యూరియా లోడ్ లు వస్తాయని, రైతులు కొంత సంయమనంతో వ్యవహరించాలని కోరారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు రాష్ట్రస్థాయి వాలీబాల్‌లో బంగారు పతకం

నివాస్ న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం

ఇబ్రాహీంపట్నం,రంగారెడ్డి జిల్లాలో జరిగిన యూ–15 ఎస్.జి.ఎఫ్.ఐ రాష్ట్ర స్థాయి పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాలీబాల్ జట్టు ఘన విజయాన్ని సాధించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఈ పోటీల్లో ఎం.ఎస్.ఎస్ కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ తరఫున పాల్గొన్న ఆటగాళ్లు: వై.రిషి వర్మ,కె.వెంకన్న బాబు,కె.రాజు,బి.లోకేష్, జి.వినయ్ కుమార్,వై.సంతోష్ హర్షవర్ధన్ పాల్గొన్నారని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని వాలీబాల్ కోచ్ జి.వాసు తెలిపారు.ఈ విజయంతో ఎంఎస్ఎస్ కిన్నెరసాని స్కూల్ ఆటగాళ్ల భారత అండర్– 15 సెలెక్షన్ ట్రయల్ కు ఎంపికయ్యారు.ఈ ట్రయల్స్ పూణేలో ఆగస్టు 26, 27 తేదీలలో జరుగనున్నాయి. ఎంపికైన వారు రాబోయే డిసెంబరులో చైనాలో జరిగే అంతర్జాతీయ యూ - 15 వాలీబాల్



టోర్నమెంట్లో భారత్ తరపున ఆడనున్నారు. ఎంఎస్ ఎస్ కిన్నెరసాని నుండి ఎంపికైన ఆటగాళ్లు 9వ తరగతి వై.రిషి వర్మ,కె.వెంకన్న బాబు,కాచనపల్లి బాలికల స్పోర్ట్స్ స్కూల్ 10వ తరగతి విద్యార్థిని నందమ్మ. ఈ సందర్భంగా ఎంపికైన భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఐఏఎస్ , డిడి టి.డబ్ల్యు మణెమ్మ, దమ్మపేట ఏటీడీఓ చంద్రమోహన్,ఇల్లందు ఎటిడిఓ రాధమ్మ,ఐటిడిఏ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాల్ రావు, ఏఎస్ఓ వెంకటనారాయణ ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఎంఎస్ ఎస్ కిన్నెరసాని హెచ్.ఎం యన్.చందు,కాచనపల్లి బాలికల స్పోర్ట్స్ స్కూల్ హెచ్ఎం కె.వెంకటేశ్వర్లు,పి డి లు బాల సుబ్రమణ్యం, శిరోమణి,పిఈటి హైమవతి,దొడ్డ అంజయ్య, కోచ్ లు వాసు, ప్రియాంక, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# కరెంట్ యస్ ఈ ని కలిసి మండలం లోని పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అని కోరిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి.

మంగపేట మండలం నివాస్ న్యూస్ ఆగస్టు 19

రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న సూచనల మేరకు.. ఆగస్టు 19 వ తారీకు అనగా మంగళవారం రోజున మంగపేట మండల కేంద్రం లోని విద్యుత్ కార్యాలయం వద్ద ఎస్ ఈ ములుగు మధుసుధన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా మండలం లోని పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి వారికి తెలియజేయడం జరిగింది. ములుగు జిల్లా ఏర్పాటు జరిగిన సందర్భం నుండి మంగపేట మండలం సుమారుగా 90 కిలోమీటర్ల దూరం లో వున్నది ఈ యొక్క మండలం మన జిల్లా లోనే పెద్ద మండలం గా 25 గ్రామ పంచాయతీ లతో ఉన్నది రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ద్వారా సరిగా కరెంట్ రాకపోవడం తో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కావున

1) రాజుపేట కు సెక్షన్ ఏ. ఈ గారిని మరియు స్టాఫ్ ను ఏర్పాటు చేయాలి

2) మంగపేట మండల కేంద్రం లోని సబ్ స్టేషన్ లో కాళీ గా వున్నా పోర్మెన్, లైన్ ఇన్స్పెక్టర్,లైన్మెన్,అసిస్టెంట్ లైన్మెన్, జూనియర్ లైన్మెన్,ఆపరేటర్ లను త్వరగా రిక్రుమెంట్ చేయాలి

3) గతం లో వేసిన పోల్స్ చిన్నవి గా వున్నాందున వాటి స్థానం లో పెద్దవి వేయాలి

4) బుచ్చంపేట గ్రామం లో నూతనంగా మంజూరు అయినా సబ్ స్టేషన్ పనులు వేగవంతం గా పూర్తి చేసి త్వరగా ఓపెన్ అయ్యేలా కృషి చేయాలి

5) అదేవిధంగా రామచంద్రునిపేట, తక్కేలాగూడెం,



నిమ్మగూడెం, చింతకుంట, దోమేడ, తిమ్మాపూర్,కొత్త చీపురుదుబ్బ, గ్రామాలు కలుపుకొని కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటు చెయ్యాలి

6)మల్లూరు గ్రామం నుండి నర్సింహాసాగర్ గ్రామం లో ఇదవరకు వున్నా పాత లైన్ మళ్ళీ కలపాలి

అని ఎస్.ఈ కి వినతి పత్రం ను అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో. విద్యుత్ డి ఈ పులుస నాగేశ్వరావు, ఏ ఈ కృష్ణారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా హ్యూమన్ రైట్స్ / ఆర్ టి ఐ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యనయ్య, జిల్లా కార్యదర్శి మానిరెడ్డి వెంకటరెడ్డి,పూజారి సమ్మయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చేట్టిపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, గ్రామ అధ్యక్షులు సదయ్ హుసేన్, మండల సీనియర్ నాయకులు.. ఎర్రం గాని సురేష్, బూర్గుల సతీష్, బాసరి కానీ హరికృష్ణ, లక్ష్మీపతి, తదితరులు హాజరయ్యారు.

# డిఎ, పిఆర్‌సి బకాయిలపై పిటిషన్

అమరావతి : గత వైసిపి ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం (డిఎ), 11వ పిఆర్‌సి బకాయిలను చెల్లింపునకు ఉత్తర్వులు ఇవ్వాలంటూ ఎపి కాం ట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్(ఏపీసీపీఎస్ఈఏ) వేసిన పిటిషన్‌లో ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి, ట్రెజరీస్, అకౌంట్స్ డైరెక్టరేట్, పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, వర్క్ అకౌంట్స్ డైరెక్టర్లకు నోటీసులు ఇచ్చింది. అసోసియేషన్ అధ్యక్షుడు పఠాన్ బాజీ వేసిన వ్యాజ్యంపై తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేస్తూ జస్టిస్ ఎన్. విజరు మంగళవారం ఆదేశాలిచ్చారు.

యాపిల్ ఫోన్‌ను ఓపెన్ చేయలేం : హైకోర్టులో పిపి వాదనలు

లిక్కర్ స్కాం కేసులో నిందితుడు వెంకటేష్ నాయుడు ఫోన్‌లోని సమాచారాన్ని సిట్ ఆఫీసర్లు మీడియాకు లీక్ చేశారనే అభియోగాలు వాస్తవం కాదని సిట్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. యాపిల్ ఫోన్ లాక్ ఓపెన్ చేసేందుకు నిందితుడు సహకరించలేదని, యాపిల్ ఫోన్‌ను ఓపెన్ చేయలేమని తెలిపారు.

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి.



**డిల్లీ/హైదరబాద్ ఆగస్ట్ 19**

సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి. 2007 - 11 మధ్య సుప్రీంకోర్టు జడ్జిగా చేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి. గోవా తొలి లోకాయుక్త సేవలు అందించిన సుదర్శన్ రెడ్డి. 2005లో గువాహటి హైకోర్టు జడ్జిగా సేవలు అందించిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి. సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం.

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



**డిల్లీ హైదర్ బాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

రాజస్థాన్‌లోని కోటాకు కొత్త ఎయిర్‌పోర్టు మంజూరు కోటా ఎయిర్‌పోర్టుకు రూ.1,507 కోట్లు మంజూరు కటక్- భువనేశ్వర్ మధ్య 6 లేన్ల రింగ్‌రోడ్‌కు ఆమోదం భువనేశ్వర్ రింగ్‌రోడ్‌కు రూ.8,307 కోట్లు మంజూరు ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

## నందమూరి పద్మజ పార్థివదేహానికి నివాళులర్పించిన ఏపీ సీఎం




**హైదర్ బాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ పార్థీవ దేహానికి నివాళులర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి లోకేష్ . అనంతరం జయకృష్ణను పరామర్శించిన చంద్రబాబు లోకేష్ .

## సీఎం ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ (కేబినెట్) గా మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు నియామకం





GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

GAD – Appointment of Sri Manthena Venkata Sathyanarayana Raju, Ex-MLC, Panduvva (V), Undi (M), West Godavari District as Coordinator to Chief Minister's Programmes duly assigning the Rank of Minister of State - Orders – Issued.

GENERAL ADMINISTRATION (POLITICAL.A) DEPARTMENT

G.O.Rt.No.1514 Dated:18.08.2025

Read:

ORDER:

Sri Manthena Venkata Sathyanarayana Raju, Ex-MLC, Panduvva (V), Undi (M), West Godavari District is hereby appointed as Coordinator to Chief Minister's Programmes with immediate effect.

2. Further, Government, after careful examination, hereby assign the Rank of Minister of State to Sri Manthena Venkata Sathyanarayana Raju, Ex-MLC, Panduvva (V), Undi (M), West Godavari District, who has been appointed as Coordinator to Chief Minister's Programmes from the date of assumption of charge and he will have rank in Article 18 of State Warrant of Precedence.

3. The General Administration (Estt.I/Estt.II/Estt.III/O.M.I/O.M.II/Claims/Accom) Department, and the Director of Protocol, Andhra Pradesh, Vijayawada shall take further necessary action in the matter.

4. The terms and conditions of appointment of the above Coordinator will be issued separately.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

K.VIJAYANAND
CHIEF SECRETARY TO GOVERNMENT

**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

ప.గో.జిల్లా, ఉండి మండలం, పాందువ్వ గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ రాజును సీఎం కార్యక్రమాల కోఆర్డినేటర్ (కేబినెట్ ర్యాంక్) గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

## చిరంజీవితో ముగిసిన ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యుల సమావేశం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 19**

రేపు సాయంత్రం 4 గంటలకు ఫిల్మ్ ఫెడరేషన్ తో ఫిల్మ్ ఛాంబర్ సమావేశం.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌కు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్..



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

రాధాకృష్ణన్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని రాజ్?నాథ్ సింగ్ ఫోన్.. బీజేపీ ప్రతిపాదనపై పార్టీ నేతలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్న జగన్.. బీజేపీ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించే అవకాశం.. ఇటీవలే రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేసిన జగన్.

## తిరుపతి వెళ్తున్న విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్



**హైదర్ బాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 19**

హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే అలయన్స్ ఫ్లైట్లో సాంకేతిక లోపం ఏర్పడింది. విమానం టేకాఫ్ తర్వాత సాంకేతిక లోపాన్ని గుర్తించిన విమాన సిబ్బంది. గాల్లోకి వెళ్లిన విమానం తిరిగి మళ్లీ ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. విమానం టేకాఫ్ సమయంలో 67 మంది ప్రయాణీకులు ఉన్నారు. వారంతా శంషాబాద్ ఎయిర్పోర్టోనే ఉన్నారు.

## పవన్ కళ్యాణ్పై హైకోర్టులో పిటిషన్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణపై మాజీ ఐఏఎస్ విజయ్ కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హరిహర వీరమల్లు సినిమా ప్రమోషన్ కోసం పవన్ కళ్యాణ్ ప్రభుత్వ నిధులు వాడుకున్నారని పిటిషన్లో పేర్కొన్నారు. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. ఈ పిటిషన్పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. కేసు విచారణ జాబితాలో సీబీఐ, ఏసీబీ న్యాయవాదుల పేర్లు చేర్చాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

## పత్తిపై దిగుమతి సుంకం తొలగింపు

అమరావతి బ్యూరో : పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాన్ని, వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి సెస్‌ను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. పత్తిపై దిగుమతి సుంకం తొలగించడం దేశ వ్యాప్తంగా పత్తి రైతులకు మరణశాసనంతో సమానమని సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల దేశీయ మార్కెట్‌లో పత్తి ధర పతనం అవుతుందని, ఫలితంగా రైతులు మరిన్ని కష్టాలు, అప్పుల పాలవుతారని తెలిపారు. ప్రధాని మోడీ ద్వంద్వ వైఖరి రైతాంగానికి తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. 2025లో వ్యవసాయ ఖర్చుల కమిషన్ ఖరీఫ్ పంటల కోసం ఎంఎస్‌పి ప్రకారం పత్తి ధర క్వింటాకు రూ.7,710గా ఉందని, ఇది సి2ం50శాతం రేటు ప్రకారం ఉండాల్సిన దానికన్నా రూ.2365 తక్కువగా ఉందని తెలిపారు.

## తెలంగాణలో మరో రెండు విమానాశ్రయాలు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**



తెలంగాణలో విమానయాన రంగం కొత్త ఊపు అందుకోబోతోంది. వరంగల్, ఆదిలాబాద్‌లలో నిలిచిపోయిన విమానాశ్రయ ప్రణాళికలు ఇప్పుడు మళ్లీ కదలికలు మొదలుపెట్టాయి. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఈ రెండు నగరాల్లో బ్రౌన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను వచ్చే రెండేళ్లలో అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. ఇప్పటికే వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ కోసం అవసరమైన భూసేకరణ దాదాపు పూర్తయింది. 253 ఎకరాల భూమికి రూ.205 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఈ ప్రాజెక్టు పట్ల తన కట్టుబాటును స్పష్టంగా చూపించింది. మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి మొదట చిన్న విమానాలకే పరిమితం చేయాలనుకున్నారు. కానీ రాష్ట్ర విజ్ఞప్తి మేరకు ఏఏఐ పెద్ద విమానాలు, కార్గో ఫ్లైట్లకూ సదుపాయాలు కల్పించాలని నిర్ణయించింది. అంటే ఏ320, బోయింగ్ 737 లాంటి వాణిజ్య విమానాల రాకపోకలకు కూడా ఈ ఎయిర్‌పోర్ట్ సిద్ధమవుతుందన్నమాట. ఈ ఏడాది చివర్లోనే పనులు ప్రారంభించేలా సన్నాహాలు జరుగుతున్నాయి. వరంగల్ అభివృద్ధికి ఇది కీలకమైన అడుగుగా భావిస్తున్నారు. ఇక ఆదిలాబాద్‌లో ఇప్పటికే 362 ఎకరాల వాయుసేన స్థలం ఉంది. దానిని వినియోగించుకుంటూ మిగతా భూసేకరణ కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. ఏఏఐ వచ్చే రెండు సంవత్సరాల్లో ఈ ఎయిర్‌పోర్టును కూడా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ ప్రభుత్వం 2027 జూన్ నాటికే పనులు పూర్తయ్యేలా కసరత్తు చేస్తుండగా, కేంద్రం డిసెంబర్ వరకు గడువు పెట్టినట్లు సమాచారం. రెండు ప్రాజెక్టులు పూర్తైతే తెలంగాణలో వాయు ప్రయాణం మరింత విస్తరించనుంది. వరంగల్ విమానాశ్రయానికి ప్రత్యేకమైన చారిత్రక ప్రాధాన్యం ఉంది. నిజాం కాలంలోనే ఇక్కడి నుంచి విమానాలు ఎగిరాయి. భారత్ చైనా యుద్ధ సమయంలో కీలకమైన సేవలు అందించాయి. కానీ గత మూడు దశాబ్దాలుగా ఈ ఎయిర్‌పోర్ట్ మూతపడే ఉంది. ఇప్పుడు మళ్లీ పునరుద్ధరించాలనే ప్రయత్నం విజయవంతమైతే, వరంగల్ వాసుల కల నిజమవుతుంది. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్‌కి ఈ ప్రాజెక్టు కొత్త ఊపును తీసుకురానుంది. ఈ రెండు విమానాశ్రయాలు అందుబాటులోకి వస్తే, తెలంగాణలో పర్యాటకానికి, వాణిజ్యానికి, పరిశ్రమలకు పెరుగుదల ఖాయం. ప్రత్యేకంగా వరంగల్‌లో ఐటీ, ఎడ్యుకేషన్, హ్యాండ్లూమ్ రంగాల అభివృద్ధికి ఇది తోడ్పడుతుంది. ఆదిలాబాద్‌లో ఖనిజ, అటవీ సంపద ఆధారిత వ్యాపారాలకు కొత్త అవకాశాలు లభిస్తాయి. మొత్తానికి ఈ రెండు ప్రాజెక్టులు తెలంగాణ రవాణా రంగానికే కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా కొత్త రెక్కలు ఇస్తాయని చెప్పొచ్చు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య బోధనకు ప్రభుత్వ ప్రత్యేక చర్యలు

**జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలను వినియోగించుకోవాలని మంత్రి సీతక్క ఆదేశాలు**

**అంగన్‌వాడీల కోసం పైలట్‌గా 34 పాఠశాలలు గుర్తింపు**

**ప్రాథమిక విద్యకు బలమైన పునాది వేస్తున్నాం మంత్రి సీతక్క**

**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఆగస్టు 19**

రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆదేశాలతో అధికారులు ఇప్పటికే రంగంలోకి ది. ప్రస్తుతం అనేక అంగన్‌వాడీ కేంద్రాలు ఒకే గదిలో నడుస్తున్నందున ప్రీ-ప్రైమరీ తరగతులు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా, జీరో ఎన్రోల్మెంట్ ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో 21 జిల్లాల్లో 61 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించారు. అందులో 34 పాఠశాలలు అంగన్‌వాడీ కేంద్రాలకు సమీపంలో ఉన్నందున అక్కడికి అంగన్‌వాడీ కేంద్రాలను మార్చి, పూర్వ ప్రాథమిక విద్యా తరగతులను ప్రారంభించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. అనుగుణంగా మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ జీ. సృజన జిల్లా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. పాఠశాలల ప్రస్తుత పరిస్థితులను తక్షణమే పరిశీలించి, అనువుగా ఉంటే జిల్లా విద్యా అధికారులతో (డి ఈ ఓ ఎస్ ) సమన్వయం చేసి భవనాలను అంగన్‌వాడీ కేంద్రాల కోసం కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ 1 లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసి పూర్వ ప్రాథమిక విద్యా బోధనను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**దేశానికి ఆదర్శంగా తెలంగాణ అంగన్‌వాడీలు- సీతక్క**





ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు ప్లే స్కూల్లకు ఏమాత్రం తీసిపోకుండా అంగన్‌వాడీలు ఇప్పటికే పిల్లలకు నాణ్యమైన విద్య, సంరక్షణ అందిస్తున్నాయని గుర్తుచేశారు. "ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసి, అంగన్‌వాడీల్లో ప్రీ-ప్రైమరీ సామర్థ్యాన్ని పెంపొందించి పిల్లలను ప్రాథమిక విద్యకు సిద్ధం చేస్తున్నాం. చిన్నారి జీవితంలో ప్రారంభ దశలో ఇచ్చే సరైన సంరక్షణ, విద్య వారికి జీవితాంతం సానుకూల ఫలితాలు ఇస్తాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే పూర్వ ప్రాథమిక విద్యను అంగన్‌వాడీల ద్వారా అందిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం" అని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాక, జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలను వినియోగించడం ద్వారా ఈ పథకాన్ని మరింత విస్తృతం చేసి, రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన ప్రారంభ విద్య అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు.

## మెగా డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన 21 నుంచి

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

మెగా డీఎస్సీలో ప్రతిభచూపిన అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను ఈ నెల 21 లేదా 22 నుంచి ప్రారంభించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. డీఎస్సీ ఫలితాలను విడుదల చేసిన విద్యాశాఖ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) మార్కుల సవరణకు ఆదివారం వరకు అవకాశం కల్పిం చింది. అభ్యర్థులు ఆన్లైన్లో నమోదు చేసిన టెట్ మార్కులను పరిశీలించి, అనంతరం స్కోర్ కార్డులనువిడుదల చేసింది. గతంలో ఇచ్చినట్లు డీఎస్సీలో టాపర్లు కటాఫ్ మార్కులు, మెరిట్ లిస్టులు ఇవ్వకుండా నేరుగా సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. జిల్లాల వారీగా జాబితాలు ప్రకటించి, సర్టిఫికెట్ల పరిశీలనకు అభ్యర్థులను ఆహ్వానిస్తారు. పరిశీలన అనంతరం తుది జాబితాను రూపొందిస్తారు. సెప్టెంబరు నెల మొదటి వారంలోపు జాబితాలను సిద్ధం చేయనున్నారు. రెండో వారంలో పోస్టింగ్లు ఇవ్వాలని భావిస్తున్నారు

## భూకంపం.. భయంతో జనం పరుగులు

**సిమ్లా, హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 19**





హిమాచల్‌ప్రదేశ్ కంగ్రా జిల్లా ధర్మశాల పట్టణం సమీపంలో భూకంపం సంభవించింది. సోమవారం రాత్రి 9.28 గంటలకు ఈ భూకంపం సంభవించింది. ఒక్కసారిగా భూమి కంపించడంతో.. స్థానికులు ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. కానీ ఈ భూకంపం దాటికి ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించ లేదని ఉన్నతాధికారులు వెల్లడించారు. భూకంప తీవ్రత రిక్టార్ స్కేల్‌పై 3.9గా నమోదు అయిందని తెలిపారు. ధర్మశాలకు 23 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించామన్నారు. భూమి లోపల 10 కిలోమీటర్ల అడుగు భాగంలో ఈ భూకంపం సంభవించిందన్నారు. అయితే రాష్ట్రంలో భూకంపం సంభవించే ప్రాంతాల జాబితాలో కంగ్రా జిల్లా సైతం ఉంది. ఈ ప్రాంతంలో భూకంపం చోటు చేసుకునే శాతం అధికంగా ఉందని ఇప్పటికే ఉన్నతాధికారులు గుర్తించారు. మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లోని కూలు జిల్లాలో సోమవారం అర్ధరాత్రి అంటే 1.30 గంటలకు మేఘ విస్పోటనం కారణంగా మెరుపు వరదలు సంభవించాయి. దీంతో జిల్లాలోని మారుమూల ప్రాంతమైన.. లఘాట్టీ గ్రామంలోని ఇళ్లు, రహదారులతోపాటు వాహనాలు సైతం ఆ వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా ఉన్నతాధికారులు వెంటనే లఘాట్టీ గ్రామానికి చేరుకున్నారు. ఇక ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. అయితే ప్రాణ నష్టానికి సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తున్నామని అధికారులు తెలిపారు..

# ఒకటే రోజు 40 వేల ఎయిర్ టెల్, 20 వేల జియో ఇంటర్నెట్ కనెక్షన్లు కట్ చేశారు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19

రామంతపూర్ విద్యుత్ శాఖ ఘటనకు ఇంటర్నెట్ కేబుల్ వైర్ లు కారణమంటూ కేబుల్ వైర్లను తొలగిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు కేబుల్ వైర్లను తొలిగించడంతో హైదరాబాద్లో ఇంటర్నెట్ సేవలకు తీవ్ర అంతరాయం టి జి ఎస్ పి డి సి ఎల్. విచక్షణారహితంగా ఇంటర్నెట్ కేబుల్ ఫైర్ లను కట్ చేస్తుంది అంటున్న ఇంటర్నెట్ ఆపరేటర్లు వేలాది మంది ఇంటర్నెట్ వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు అంటున్న ఎయిర్ టెల్, జియో ఫైబర్ రెండు గంటల్లో 40 వేల కంప్లైంట్లు వచ్చాయి అంటున్న ఎయిర్ టెల్, మాకు 20 వేల కంప్లైంట్లు వచ్చాయి అంటున్న జియో ఫైబర్ ఇంటర్నెట్ ఇప్పుడు ప్రతి ఒక్కరికి ప్రాథమిక అవసరం విద్యుత్ శాఖ ఇంటర్నెట్ కేబుల్ లైన్ లను కట్ చేస్తే హైదరాబాద్ నగరానికి తీవ్ర నష్టం జరుగుతుంది – లెఫ్టినెంట్ జనరల్ డాక్టర్ ఎస్పీ కొచ్చర్ డైరెక్టర్ జనరల్ (సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా)

# గో బ్యాక్ మార్వాడి తెలంగాణ లో కొత్త రచ్చ బీఆర్ఎస్ సైలెంట్?




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19

మార్వాడిల వ్యాపార ఆధిపత్యంపై నిరసనలు తెలంగాణలో కొత్త రాజకీయానికి తెర తీశాయి. రాష్ట్రంలో భారీగా విస్తరించిన మార్వాడిలు.. ప్రజలకు బిజినెస్ అవకాశం లేకుండా చేస్తున్నారనే వాదన తాజాగా తెరపైకి వచ్చింది. తమ వస్తువులను తక్కవ ధరకు విక్రయిస్తూ.. స్థానిక తెలుగు వ్యాపారులకు గిరాకీ లేకుండా చేస్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. వాచ్‌మెన్ల నుంచి సర్వెంట్ల వరకు .. తమ వారికే ఉద్యోగ ఉపాధి కల్పిస్తున్నారు తప్పా.. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని విమర్శులు సైతం ఉన్నాయి. సికింద్రాబాద్ ఘటనలో తమపై ఇలాగే నిరసనలు కొనసాగితే.. తమ మనుగడ కష్టమంటూ మార్వాడిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక మార్వాడిలు గోబ్యాక్ ఉద్యమాన్ని జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తుంటే.. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ మాత్రం నోరెత్తకుండా.. సైలెంట్‌గా ఉండడం ప్రాధాన్యత సంతరించుకుంది.


# మహారాష్ట్ర వరదల్లో గల్లంతైన వారిలో రెండో మృతదేహం లభ్యం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19

ఇంకో మృతదేహం కోసం గాలింపు మహారాష్ట్ర వరదల్లో గల్లంతైన జగిత్యాల టి ఆర్ నగర్ కు చెందిన పాషా భార్య హసీనా మృతదేహం మంగళవారం ఉదయం లభ్యం కాగా సాయంత్రం సమీనా మృతదేహాన్ని గుర్తించారు. మరో మృతదేహం కోసం గాలింపు కొనసాగుతుంది

# భారీ వర్షం12 జిల్లాలకు రెడ్ అలర్ట్!




హైదర్ బాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 19

తెలంగాణలోని 12జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లోని పలు ప్రాంతాలకు రెడ్ అలెర్జ్ జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వానలుంటాయి.


# హైదరాబాద్ పాతబస్తీ బండ్లగూడలో విషాద ఘటన



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19

హైదరాబాద్ పాతబస్తీలోని బండ్లగూడలో వినాయక నిమజ్జన శోభాయాత్రలో ఘోర అపశృతి చోటుచేసుకుంది. వినాయక విగ్రహాన్ని ట్రాక్టర్‌పై తరలిస్తుండగా హైటెన్షన్ విద్యుత్ వైర్లకు తగలడంతో ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు మృత్యువాతపడ్డారు. మృతులు టోనీ (21), వికాస్ (20)గా గుర్తించారు. మరో యువకుడు అఖిల్కు తీవ్రగాయాలు కాగా, అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని కేసు నమోదు చేశారు. విద్యుత్ వైర్లు కిందకు వంగి ఉండటమే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఆకస్మికంగా జరిగిన ఈ విషాదం ప్రాంతంలో కలకలం రేపింది. వినాయక నిమజ్జన ఉత్సాహం మధ్య ఇలాంటి ఘటన జరగడంతో బండ్లగూడలో విషాద వాతావరణం నెలకొంది. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం అలుముకుంది. అధికారులు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# జస్టిస్ ఘోష్ కమిషన్ పై హైకోర్టుకు కేసిఆర్, హరీష్ రావు






హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19

ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ రెండు పిటిషన్లు రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ వేసిందని వెల్లడి కమిషన్ నివేదికను నిలిపివేయాలని హైకోర్టుకు విజ్ఞప్తి కేసీఆర్, హరీష్ రావు వేసిన రెండు పిటిషన్లు రేపు విచారణకు వచ్చే అవకాశం.

# శుభాంశు శుక్లా అనుభవం గగన్‌యాన్‌కు అవసరం ప్రధాని మోదీ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19

భవిష్యత్తులో భారత్ చేపట్టబోయే గగన్‌యాన్ ప్రాజెక్టుకు భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లాఅంతరిక్షఅనుభవాలుచాలాఅవసరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

# ఎరువుల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దు

**వ్యవసాయ శాఖ, మార్క్ ఫెడ్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో త్వరితగతిన ఎరువులు సరఫరా అవ్వాలి**

**ఢీల్లీ పర్యటనలో రాష్ట్రానికి రావాల్సిన ఎరువులను వేగవంతంగా అందచేయాలని కేంద్రాన్ని కోరిన మంత్రి నారా లోకేష్**

**రైతులు ఆందోళన చెందొద్దని, ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు**

విజయవాడ, నివాస్ న్యూస్ ఆగస్ట్ 19



ఎరువుల సరఫరాలో ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా, ప్రణాళిక బద్ధంగా జరిగేటట్లుగా సరైన చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వ్యవసాయ అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అదేశించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఎరువుల పంపిణీ సజావుగా సాగుతున్నా కూడా కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలుసుకున్న మంత్రి విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, మార్క్ ఫెడ్ ఎండీ మనజీర్ జిలాని సామున్, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులు మొత్తం 16.73 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా ఉ ందని, వాటిలో (యూరియా 6.22 లక్షల మెట్రిక్ న్నులు, డి.ఏ.పి- 2.60 లక్షల మెట్రిక్ టన్నులు, ఎం. ఓ పి- 0.70 లక్షల మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి – 0.94 లక్షల మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు %–% 6.30 లక్షల మెట్రిక్ టన్నులు) అవసరం ఉందని కమిషనర్ ఢిల్లీరావు మంత్రికి వివరించారు. కేంద్రం నుండి ఆగస్ట్ నెలకు సంబంధించి రావల్సిన ఎరువులు రాష్ట్రానికి సరైన సమయంలో అందలేదని దాంతో కొంత ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. రాష్ట్రానికి ఇప్పటివరకు 10.39 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చాయని, ప్రారంభ నిల్వలు 7.13 లక్షల మెట్రిక్ టన్నులతో కలిపి మొత్తం 17.53 లక్షల మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులను రాష్ట్రంలోని రైతులకు అందుబాటులో ఉంచామని, 10.96 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందచేశామని, 6.56 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంస్థలు, ప్రైవేటు వ్యాపారుల వద్ద అందుబాటులో ఉన్నాయని మంత్రికి అధికారులు తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులను రైతులకు సకాలంలో అందచేశాం, అయినా కూడా పలు ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇది పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడైతే రైతులు ఇబ్బందులు పడుతున్నారో వెంటనే గుర్తించి ఆయా ప్రాంతాలకు మార్క్ ఫెడ్ గోదాములలో నిల్వలు ఉన్నటువంటి ఎరువులను త్వరితగతిన జిల్లాలలోని సహకార సంస్థలకు పంపాలని ఆదేశించారు. ప్రైవేట్ వ్యాపారులు ఎక్కువ ధరలకు యూరియాను, డీఏపీని అమ్ముకుంటున్నారని, అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఢీల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి రావల్సిన పెండింగ్ ఎరువుల విషయంపై కేంద్ర మంత్రి నడ్డాను వేగంగా ఎరువులను అందచేయాలని కోరారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన ఎరువులు ఆర్ ఎఫ్ సీ రామగుండం నుండి 19,000 మెట్రిక్ టన్నులు , కాకినాడ పోర్ట్ కు రావాల్సిన ఎరువులు కనీసం 30,000 మెట్రిక్ టన్నులు, గంగవరం పోర్ట్ కు రావాల్సిన 18,500 మెట్రిక్ టన్నుల ఎరువులను కేంద్రంతో మాట్లాడి రాష్ట్రానికి వచ్చేలా చర్యలు చేపడతామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. వేగవంతంగా జిల్లాలకు యూరియా అందేలా చర్యలు తీసకుంటామని, 3 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా యూరియా అందుబాటులో ఉ ంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. కావాలని యూరియా కొరత సృష్టిస్తే ఎవరిని ఉపేక్షించమని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ జేడీ కృపదాస్, మార్క్ ఫెడ్ జీఎం శ్రీనివాస్, వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన యూపీఐ వాడకం.

**రోజుకు రూ.90,000 కోట్లకు పైగా లావాదేవీలు!**

**దేశంలో భారీగా పెరిగిన యూపీఐ లావాదేవీలు**

**ఆగస్టులో రోజుకు రూ.90,446 కోట్ల విలువైన చెల్లింపులు**

**రోజువారీ ట్రాన్సాక్షన్ల సంఖ్య 675 మిలియన్లకు చేరిక**

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదికలో వెల్లడి**

**విలువ, సంఖ్య పరంగా దూసుకెళ్తున్న యూపీఐ**

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19




భారతదేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ అయిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వినియోగం శరవేగంగా విస్తరిస్తోంది. ఈ ఏడాది ఆగస్టు నెలలో రోజువారీ లావాదేవీల విలువ ఏకంగా రూ.90,000 కోట్లను దాటింది. ఈ విషయాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్?బీఐ) తన తాజా నివేదికలో వెల్లడించింది. దేశంలో యూపీఐ వాడకం ఏ స్థాయిలో పెరిగిందో ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2025లో యూపీఐ లావాదేవీల విలువ, సంఖ్య రెండింటిలోనూ గణనీయమైన వృద్ధి నమోదైనట్లు ఎస్?బీఐ నివేదిక స్పష్టం చేసింది. ఈ ఏడాది జనవరిలో రోజువారీ సగటు లావాదేవీల విలువ రూ.75,743 కోట్లుగా ఉండగా, జులై నాటికి అది రూ.80,919 కోట్లకు చేరింది. ఆగస్టులో ఈ జోరు మరింత పెరిగి, రోజువారీ సగటు విలువ రూ.90,446 కోట్లకు చేరుకుందని నివేదిక వివరించింది. లావాదేవీల విలువలోనే కాకుండా, సంఖ్య పరంగా కూడా యూపీఐ వాడకం భారీగా పెరిగింది. జనవరితో పోలిస్తే ఆగస్టు నాటికి రోజువారీ లావాదేవీల సంఖ్య 127 మిలియన్లు పెరిగి, మొత్తం 675 మిలియన్లకు చేరుకుంది. చిన్న మొత్తాల బదిలీల నుంచి పెద్ద మొత్తాల చెల్లింపుల వరకు అన్ని రకాల అవసరాలకు భారతీయులు యూపీఐపై ఎక్కువగా ఆధారపడుతున్నారని ఇది స్పష్టం చేస్తోంది. ఇదే సమయంలో, యూపీఐ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న అగ్రగామి బ్యాంకుల వివరాలను కూడా ఈ నివేదికలో పొందుపరిచారు. అత్యధికంగా 5.2 బిలియన్ల లావాదేవీలను నిర్వహించి, టాప్ రెమిటర్‌గా ఎస్?బీఐ నిలిచినట్లు నివేదిక పేర్కొంది.

# జైలు నుంచి విడుదలైన అఘోరీ

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19 తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన అఘోరీ చీటింగ్ కేసులలో అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. మంగళవారం చంచల్‌గూడ జైలు నుంచి బెయిల్‌పై బయటకు వచ్చారు. అఘోరీపై నాలుగు చీటింగ్ కేసులు నమోదు కావడంతో పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో 3 నెలలుగా జైలులో ఉన్నారు. ఇటీవల బెయిల్ లభించినా, సంబంధిత పత్రాలు అందడంతో జైలు నుంచి విడుదల ఆలస్యమైంది. ఇక బెయిల్‌పై బయటకు వచ్చాక



తాను కాశీకి వెళ్తున్నట్లు అఘోరీ వెల్లడించారు. మరోవైపు వర్షిణి గురించి ఏం మాట్లాడతారో ఆసక్తి నెలకొంది.

# మీకు బెయిల్ ఇవ్వలేం మిథున్ రెడ్డికి కోర్టు షాక్

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వ్యవహారంలో ఏ-4గా ఉన్న రాజంపేట ఎంపీ, వైసీపీ కీలక నాయకుడు పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్నారు. ఆయనతోపాటు.. మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ మాజీ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతీ సిమెంట్స్ సంస్థ ఆడిటర్ బాలాజీ గోవిందప్పలు విజయవాడ జైల్లో ఉన్నారు. అయితే.. వీరు తమకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ.. విజయవాడలోని ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. దీనిపై నాలుగు సార్లు విచారణ కూడా జరిగింది. వారికి బెయిల్ ఇవ్వరాదని.. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు కోర్టుకు విన్నవించారు.

దీనికి సంబంధించి జరిగిన అన్ని విచారణల్లోనూ సిట్ అధికారులు బలమైన ఆధారాలను చూపించారు. అంతేకాదు.. మద్యం స్కాంలో మిథున్ రెడ్డి నగదును తరలించడంలోనూ.. స్కాంకు రూపకల్పన చేయడంలోనూ పాలుపంచుకున్నారని.. ఈ క్రమంలో ఆయనకు చెందిన కంపెనీకి రూ.5 కోట్లు వచ్చాయని.. తెలివిగా వాటిని తిరిగి ఇచ్చేశారని కూడా గత వాదనల్లో వినిపించారు. ఇక, మాజీ ఐఏఎస్ ధనుంజయరెడ్డి కూడా ఈ స్కాంలో కీలక రోల్ పోషించారని తెలిపారు. మద్యం కుంభకోణానికి రూపకల్పన చేసిన వారిలో ఆయన కూడా ఉన్నారని చెప్పారు. అలాగే.. మాజీ ఓఎస్డీ కృష్ణమోహన్.. అనేక సందర్భాల్లో జరిగిన చర్చల్లో పాలు పంచుకున్నారని తెలిపారు.

ఇక, ఆడిటర్ గోవిందప్ప.. మద్యం కుంభకోణం ద్వారా వచ్చిన నిధులను ఎలా మళ్లించాలి? ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి? అనే విషయాలపై సలహాలు, సూచనలు ఇవ్వడంతోపాటు.. 150 కోట్లను దారిమళ్లించారని సిట్ అధికారులు కోర్టుకు వివరించా రు. ఇక, పిటిషనర్ల తరఫున న్యాయవాదులు మాత్రం అసలు తమ వారికి ఎలాంటి ప్రమేయం లేదని.. ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని వివరించారు. ఎంపీకి అసలు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల్లో జోక్యం చేసుకునే అవకాశం లేదని కూడా పేర్కొన్నారు. మొత్తంగా ఇరు పక్షాల వాదనలు



నమోదు చేసుకున్న కోర్టు.. తాజాగా తీర్పు వెలువరించింది.

సిట్ అధికారులు(ప్రాసిక్యూషన్) ఇచ్చిన వివరాలు.. దాఖలుచేసిన రెండు చార్జిషీట్లలో నిందితులు తప్పు చేశారన్న విషయం స్పష్టంగా ఉందని.. బలమైన ఆధారాలు కూడా ఉన్నాయని ఏసీబీ కోర్టు తాజాగా వ్యాఖ్యానించింది. బెయిల్ పొందేందుకు.. ఈ నలుగురిలో ఎవరూ అర్హులు కారని పేర్కొంది. ఎంపి అయినా.. రాష్ట్రానికి చెందిన వారేనని.. గతంలో అనేక కేసులు కూడా ఉన్నాయని అభిప్రాయపడిన కోర్టు.. బెయిల్ ఇవ్వలేమని పేర్కొంటూ.. పిటిషన్లపై విచారణను ముగించింది. దీంతో పై నలుగురు హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉందని వారి తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షం మునిగిన లోతట్టు ప్రాంతాలు

**రాష్ట్రవ్యాప్తంగా వాన.. మునిగిన లోతట్టు ప్రాంతాలు**
**పొంగుతున్న వాగులు.. పలుచోట్ల తెగిన రోడ్లు**
**వందలాది గ్రామాలకు నిలిచిన రాకపోకలు**
**భారీగా పంట నష్టం..**
**అంచనాలో అధికారులు**




హైదరాబాద్ నివాస్ న్యూస్

ఆగస్టు 19 ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వరదలతో రాష్ట్రం అతలాకుతలం అవుతోంది. వాగులు, వంకలు పొంగిపొర్లుతుండడంతో పలుచోట్ల రోడ్లకు గండ్లు పడ్డాయి. అనేక ప్రాంతాల్లో కల్వర్టులు, లోలెవల్వంతెనలు మునిగిపోవడంతో వందలాది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వివిధ పట్టణాలు, మండల కేంద్రాల్లో లోతట్టు ప్రాంతాలు నీట మునిగి, ఇండ్లలోకి వరదనీరు చేరింది. దీంతో నిత్యావసర వస్తువులు తడిసిపోయి జనం రోడ్డున పడ్డారు. పలు జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. భారీ వర్షాలు, వరద కారణంగా వేలాది ఎకరాల్లో పంటలు నీటమునగడంతో వ్యవసాయాధికారులు పంట నష్టాన్ని అంచనా వేసే పనిలో తలమునకలయ్యారు.

మెదక్ జిల్లాలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు కుండపోత వాన కురిసింది. తూప్రాన్ మండలం ఇస్లాంపూర్‌లో అధికంగా 17.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కౌడిపల్లిలో 17.2, పెద్దశంకరంపేటలో 16.4, వెల్దుర్తిలో 15.8 సెంటీమీటర్ల వాన పడింది. శివ్వంపేట, వెల్దుర్తి రూట్‌లో, గంగయ్యపల్లి, బిజిలిపూర్ నుంచి దొంతికి, బొద్మట్‌పల్లి, మెదక్ మధ్య, వెల్దుర్తి, పాంబండ గ్రామాల మధ్య, టేక్మాల్, ధన్నూర మధ్య, టేక్మాల్, జోగిపేట పట్టణాలకు, నీలకంటిపల్లి, అల్లాదుర్గంకు రాకపోకలు బంద్ అయ్యాయి. అల్లాదుర్గం, టెక్మాల్, పాపన్నపేట మండలాల్లో 300 ఎకరాల్లో పంటలు నీట మునిగాయి.

నిర్మల్జిల్లాలో కడెం వాగు, దొత్తి వాగు, పలకేరు వాగులు పొంగి పొర్లుతుండడంతో దాదాపు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లు తెగడం, కల్వర్టులు, వంతెనలతో పాటు కెనాల్స్ దెబ్బతినడంతో సుమారు రూ. 10 కోట్ల నష్టం వాటిల్లినట్టు ఆఫీసర్లు అంచనా వేశారు. ఎస్సారెస్పీ నుంచి నీటిని వదలడంతో తీర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.

ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలతో వాగులు ఉప్పొంగాయి. ఆదిలాబాద్ పట్టణంలోని లోతట్టు కాలనీలు నీట మునిగాయి. ఇండ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వర్షాలతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి.

కామారెడ్డి జిల్లాలో వాగులు పొంగి ప్రవహించాయి. పిట్లం మండలంలో కాకి వాగు పొంగడంతో పిట్లం, సంగారెడ్డి జిల్లా గ్రామాలకు రాకపోకలకు నిలిచిపోయాయి. మహ్మద్‌నగర్ మండలం తునికిపల్లిలో ఇండ్లలోకి నీళ్లు చేరాయి. గాలిపూర్ బ్రహ్మణ చెరువుకు బుంగ పడి పొలాల్లోకి నీళ్లు చేరాయి. మంజీర నదిలో ప్రవాహం పెరగడంతో బిచ్కుంద మండలం శెట్లూర్ వద్ద నలుగురు గొర్రెల కాపరులు , 650 గొర్రెలు వరదల్లో చిక్కుకున్నాయి. ఎస్డీఆర్ఎఫ్ టీమ్ స్థానిక పోలీసు, ఫైర్, రెవెన్యూ సిబ్బంది బోట్ల సాయంతో ఒడ్డుకు చేర్చారు.

ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలం హుడ్కిలి గ్రామం దగ్గర లోలెవెల్ వంతెన పైనుంచి వరద పారుతుండడంతో సిర్పూర్ నుంచి మహారాష్ట్రకు రాకపోకలు నిలిచిపోయాయి. సిర్పూర్, కౌటాల మండలాల్లో వందలాది ఎకరాల్లోని పత్తి, కంది నీట మునిగింది. వాంకిడి మండల కేంద్రంలో ఇండ్లు, షాపుల్లోకి వరద చేరింది.

సంగారెడ్డి జిల్లాలో సోమవారం పలుచోట్ల భారీ వర్షం కురిసింది. కంగ్టి నుంచి కామారెడ్డి జిల్లాకు వెళ్లే మార్గంలో చాప్టా(కే)వాగుపై నిర్మించిన బ్రిడ్జి నీట మునగడంతో పిట్లం, కర్నాటకకు రాకపోకలు నిలిచిపోయాయి. మూర్కుంజాల్ రాసోల్, జంమ్గి(కే), జంమ్గి(బీ) గ్రామాల మధ్య వాగు పొంగడంతో జంమ్గి(బీ) ప్రజలు ఇబ్బంది పడ్డారు.

గద్వాల జిల్లాలో ఆదివారం సాయంత్రం నుంచి వాన దంచి కొట్టడంతో మానవపాడు, అమరవాయి గ్రామాల మధ్య పెద్దవాగు పొంగిపొర్లి రాకపోకలు నిలిచిపోయాయి. ఐజ, మంత్రాలయం మధ్య పోలోని వాగు పొంగడంతో బ్రిడ్జి నిర్మాణం కోసం వేసిన తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోయింది.

మంచిర్యాలలోని సూర్యనగర్, బృందావన కాలనీ, తిరుమలనగర్, హైటెక్ సిటీ కాలనీ, రెడ్డి కాలనీ ప్రాంతాల్లో రోడ్లు జలమయమై ఇండ్లలోకి నీళ్లు చేరాయి. జన్నారం, లక్సెట్టిపేట, వేమనపల్లి, కోటపల్లిన తాండూర్, కాజీపేట, జైపూర్ మండలాల్లో వాగులు పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లా వ్యాప్తంగా 7 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్టు ఆఫీసర్లు అంచనా వేశారు.

సిద్దిపేట జిల్లా గౌరారంలో 23.6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. దుల్మి, బైరాన్‌పల్లి మార్గంలో మోయ తుమ్మెద వాగు రోడ్డు పైనుంచి పారడంతో రాకపోకలు నిలిపివేశారు. ములుగు మండలం తునికి బొల్లారంలో అయ్యప్ప చెరువు నిండటంతో ముంపుకు గురైన ఆరు కుటుంబాలకు చెందిన 23 మందిని పునరావాస కేంద్రానికి తరలించారు.

వనపర్తి జిల్లాలో ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలతో 530 ఎకరాల్లో వరి నీట మునిగింది. ఖిల్లాగణపురం, ఏదుల మండల కేంద్రాలలో రెండు ఇళ్లు కూలిపోగా.. మరో 19 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పాన్‌గల్ మండలం రేమద్దుల నల్లకుంట చెరువు వాగు ఉధృతంగా పారడంతో రేమద్దుల - -కొల్లాపూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.ములుగు జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి నుంచి వాన పడుతూనే ఉంది. మంగపేట, కమలాపురంలో పలు కాలనీలు నీట మునిగాయి. కల్వర్టులు, బ్రిడ్జిల పైనుంచి వరద పారుతుండడంతో వందకు పైగా గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. తాడ్వాయి మండలం కాల్వపల్లిలో వరదలో కొట్టుకుపోయి సోలం గౌరమ్మ అనే మహిళ మృతి చెందింది.

# ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

లక్సెట్టిపేట పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తాలో ఈరోజు ఉట్నూర్ డిపోలో ఆర్టీసీ కాంట్రాక్ట్ డ్రైవరుగా పనిచేస్తున్న సిరామి విజయేందర్ పై దాడి చేసిన లక్సెట్టిపేటకు చెందిన దూడ శంకర్ పై కేసు నమోదు చేయడం జరిగింది. నిందితుడు ఈరోజు మధ్యాహ్నం తన బైకుపై వచ్చి ఆర్టీసీ డ్రైవర్ ను బస్సు ఆపి డ్రైవర్ ను నాబైకును ఢీకొట్టావని నోటికి వచ్చిన బూతులు తిడుతూ చేతులతో కొట్టడం జరిగొంది. ఇట్టి విషయమై ఆర్టీసీ డ్రైవర్ విజయేందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సురేష్ అన్నారు.

# మిస్ యూనివర్స్ ఇండియా 2025'గా మణిక విశ్వకర్మ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

ఈ ఏడాది మిస్ యూనివర్స్ ఇండియా కిరీటాన్ని మణిక విశ్వకర్మ సొంతం చేసుకున్నారు. జైపూర్ వేదికగా ఆగస్టు 18న జరిగిన 'మిస్ యూనివర్స్ ఇండియా 2025' పోటీల్లో ఆమె గెలుపొందారు. 2024 మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా.. మణికకు కిరీటాన్ని అలంకరించారు.

ఈ ఏడాది నవంబర్ లో థాయిలాండ్ లో

జరగనున్న 74వ మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరపున మణిక ప్రాతినిధ్యం వహించనున్నారు.

# విజయవాడ ఇంద్రకీలాద్రి పై దసరా ఉత్సవాల శోభ మొదలు కానుంది.

**విజయవాడ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు 11 రోజులపాటు అమ్మవారు 11 అలంకారాలలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.


అలంకారాల వారీగా షెడ్యూల్

సెప్టెంబర్ 22 - బాలత్రిపుర సుందరి దేవి
23 - గాయత్రీ దేవి
24 - అన్నపూర్ణాదేవి
25 - కాత్యాయని దేవి
26 - మహాలక్ష్మి
27 - లలితా త్రిపుర సుందరి దేవి
28 - మహాచండి దేవి
29 - సరస్వతి దేవి
30 - దుర్గాదేవి
అక్టోబర్ 1 - మహిషాసుర మర్దిని
అక్టోబర్ 2 - రాజరాజేశ్వరి దేవి

అక్టోబర్ 2న ఉదయం 9:30కి పూర్ణాహుతి తో దసరా ఉత్సవాలు ముగుస్తాయి.


అదే రోజు సాయంత్రం 5 గంటలకు కృష్ణా నదిలో హంస వాహన తెప్పోత్సవం నిర్వహించనున్నారు.

సెప్టెంబర్ 29న మూలనక్షత్రం రోజున మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 మధ్య ముఖ్యమంత్రి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఈవో శినా నాయక్, వైదిక కమిటీ సభ్యులు,



స్థానాచార్య శివప్రసాద్ శర్మ వివరాలు వెల్లడించారు.


# బురిడీస్వామి వేణుస్వామికి అస్సాంలో చుక్కెదురు.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

ఆలయ ప్రవేశానికి వీల్లేదని నిలిపివేసిన బృందం. అమ్మవారి పేరుతో మోసం చేసేవారికి స్థానం లేదన్న సిబ్బంది. వేణుస్వామితో ప్రధాన అర్చకుడు దీక్షిత్ వాగ్వాదం. నగ్న పూజలకు ఇక్కడ స్థానం లేదని వార్నింగ్.. కాళ్లవేళ్లాపడ్డా వేణుస్వామిని పట్టించుకోని అర్చకులు. తాను తీసుకెళ్లిన భక్తుల బృందం ముందే వేణుస్వామికి అవమానం.

# పీ4 అమలు కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 19**

బంగారు కుటుంబాలు-మార్గదర్శులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి. ఉగాది రోజు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సీఎం. ఇప్పటివరకు బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియ చేపట్టిన ప్రభుత్వం. పీ-4లో దాదాపు 13 లక్షల బంగారు కుటుంబాలు గుర్తింపు. మార్గదర్శులుగా ముందుకొచ్చిన 1.40 లక్షల మంది పారిశ్రామికవేత్తలు, ప్రవాసాంధ్రులు. పీ-4 ద్వారా హెచ్?సీఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పించటంతో భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్న కృష్ణా జిల్లావాసి పావని.

# స్త్రీశక్తితో 93 శాతం ఆక్యుపెన్సీ

కళ్యాణదుర్గం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీశక్తి (మహిళల ఉచిత బస్సు ప్రయాణం) పథకం ద్వారా ఆర్‌టిసి ఆక్యుపెన్సీ సరాసరి 93 శాతానికి చేరుకుందని ఆర్‌టిసి ఎండి ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఆర్‌టిసిపై ఏడాదికి రూ.రెండు వేల కోట్ల భారం పడినా భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. మంగళవారం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం, రాయదుర్గం, మడికశిర ఆర్‌టిసి డిపోలను ఆయన తనిఖీ చేశారు. స్త్రీ శక్తి పథకంపై మహిళలు, ఆర్‌టిసి సిబ్బందితో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ%%% గడిచిన నాలుగు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 18 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్‌టిసి ఆక్యుఫెన్సీ సరాసరి 93కు చేరుకుందన్నారు.

# గండికొట్టి నీరు తరలించండి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : అమరావతి పరిధిలో నీరుకొండ తదితర ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచి ముంపు ఏర్పడటంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజులు గడుస్తున్నా ముంపు నీటిని తొలగించేందుకు అవసరమైన ప్లాను లేకపోవడాన్ని నిలదీశారు. మంగళవారం రాజధానిలో ముంపు నీరు నిలిచిన ప్రాంతంలో నారాయణ పర్యటించారు. కొండవీటివాగు వద్ద వంతెన నిర్మాణంతో నీరు నిలిచిపోయిందని అధికారులు మంత్రికి వివరించారు. దీనిపై ఆయన స్పందిస్తూ నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టిని తొలగించడంతోపాటు అవసరమైతే జాతీయ రహదారి వద్ద స్వల్పంగా గండికొట్టి నీటిని మళ్లించాలని కోరారు. అక్కడే మీడియాతో మాట్లాడుతూ వర్షపునీరు రెండు గ్రామాల పరిధిలో నిలిచిందని, గుంతల్లో నీరు నిలిస్తే ముంపుగా వైసిపి నాయకులు ప్రచారం చేయడం సరికాదని వివరించారు. కొండవీటివాగు ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టిని వేగంగా తొలగించే పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఎవరు ఎన్ని అనుకున్నా అమరావతి పనులు జరుగుతూనే ఉంటాయని పేర్కొన్నారు. రాజధాని ముగిగిపోయిందని ప్రచారం చేస్తున్నవారు వచ్చి వాస్తవాలు చూడాలని పేర్కొన్నారు.